# కల్వరి ప్రేమధార

## ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక




నవంబర్ - డిసెంబర్ 2024
విడి ప్రతి వెల రూ : 50/-

ఎడిటర్:
డా : యన్. జయపాల్



# కల్వరి ప్రేమధార

ఎడిటర్ : యస్ .జయపాల్ | ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక | నవంబర్ - డిసెంబర్ 2024

కల్వరి -40 | ఈ పత్రిక ఉచితం కాదు | ధార -6

కనీస వార్షిక విరాళము రూ . 250/-

## ముఖాముఖి

ప్రభు నందు ప్రియులైన కల్వరి ప్రేమధార పాఠకులకు,కల్వరి దర్శనం టివి ప్రోగ్రామ్స్ ప్రేక్షకులకు శుభమని చెప్పి వ్రాయుట! మీరు బాగున్నారా!

దేవుని మహా కృపవలన 1855 వ సం॥ లో ప్రారంభించబడిన ఈ కల్వరి ప్రేమధార ద్విమాస పత్రికను ఇప్పటి వరకు కొనసాగించుట జరిగినది . ఎన్ని అవాంతరాలు ,ఇబ్బందులు కలిగినను ఒక పత్రిని కూడా ఆపకుండా గత 39 సంవత్సరములుగా అచ్చు వేయబడుచున్న ఈ పత్రిక 40 వ సంవత్సరములో ప్రవేశించబోవు సమయములో మీకొక విన్నపము.

ఈ పత్రిక వలన మీరు మేలు పొందుచున్నారా? కల్వరి ప్రేమధార వార్షిక విరాళము రూ.250/- క్రమముగా పంపి పత్రిక అభివృద్ధికి మీరు తోడ్పడుచున్నారా? అనే విషయాన్ని దయచేసి మాకు తెలియజేయండి.

పేపర్ ప్రింటింగ్ మరియు పోస్టల్ ఖర్చులు ఎక్కువగు చున్నందున మీలో అనేకులు వార్షిక విరాళము కట్టక పోవుచున్నందున ఈ పరిచర్య ఇప్పుడు భారభరితమైనది.

ఒక్కప్పుడు 50 వేల కాపీలు గా ఉన్న ఈ పత్రిక పరిచర్య సోషల్ మీడియా ప్రారంభమైన తర్వాత నుండి 30 వేలకు తగ్గినది.

అయినను మీలో అనేకులు వాఙ్మయ ప్రియు లుగా ఉన్నం దున ఈ 40 సంవత్సరములో కూడా ఈ పత్రికను కొనసాగింప గోరుచున్నాము. అయితే ఇక నుండి కల్వరి ప్రేమధార పత్రికను ఉచితముగా పంపలేమని తెలియజేయుటకు విచారిస్తున్నాము.

దయచేసి ఈ పత్రికను మీకు కొనసాగింపవలెనో,అక్కరలేదో అన్న విషయాన్ని జనవరి నెలలోగా Whatsapp(9500001111) ద్వారానో, లేక Postcard ను వ్రాసి తప్పక తెలియజేయగలరు!

మీ యొద్ద నుండి ఎటువంటి సమాచారం రాని యెడల ఇదే మీ చివరి పత్రిక అని తెలియజేయుటకు విచారించుచున్నాము !ఈ పత్రిక పరిచర్య ను కొనసాగించుట కొరకు మీ సహకారాన్ని అందించండి! ప్రార్థించండి !

Vol-XXVII ISS-I

Nov-Dec 2024 R.N.I. No.69868/98

ఈ సంచికలో....

* సమాధానమా సమాప్తమా
* జెఫన్యా గ్రంథం
* యుక్త ప్రార్థన
* అవి / ఇవి
* అర్థాలు తెలుసుకొందాం
* నిజమైన ఆరాధన
* విశ్వాసం కనుగొనునా
* కల్వరి ప్రచురణలు
* బేత్లెహేమా! నీవు అల్పమైనదానవు కావు!
* నజరేతు నుండి మంచిదేదైనా రాగలదా ?
* మెమొరీ కార్డ్స్ & పెన్ డ్రైవ్స్
* ప్రశ్న -జవాబు
* స్తుతించుడి
* క్రీస్తు శరీరధారి అగుటకు కారణములు
* క్రొత్త సంవత్సర తీర్మానాలు

ఇంకా ఎన్నో మరెన్నో ----

Our Only Address:

JAYAPAUL FOUNDATIONS
29, NEW COLONY ROAD,
VELACHERY,
CHENNAI-600 042.

Phone : 044-2243 4787
Cell : (0) 98847 07779,
(0) 89 39 39 39 39
E-mail : Enquiry@jayapaul.com
Website : www.jayapaul.org

# సమాధానమా? సమాప్తమా?

"సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగును గాక" (లూకా 2:14).

భూమి మీద సమాధానము కలుగజేయాలని సమాధానకర్తయైన ప్రభువు ఈ భూమిమీదికి అరుదెంచి ఇరవై శతాబ్దములు ముగిసిపోయినవి! "ఆయన మన సమాధానమై యుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్య గోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను.

ఇట్లు సంధి చేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువ వలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధానపరచ వలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను" (ఎఫెసీ 2:14-17).

క్రీస్తు జన్మించిన ఆ రాత్రి నిశ్శబ్దపు రాత్రిగా ఉండెను. 1818 వ సంవత్సరం క్రిస్మస్ కాలములో 'జోసెఫ్ యూ' అనే 26 ఏండ్ల పాస్టరుగారు క్రీస్తు జన్మ మహిమను, ఆ నిశిరాత్రి సమాధానమును వివరిస్తూ ఒక పాటను వ్రాసి ఆలపించెను. ఆ పాటే క్రిస్మస్ దినాల్లో నేటివరకు మనమందరము ఆలయములలో పాడే పాట "Silent Night - Holy Night" ( శుద్ధరాత్రి సద్దణంగ).

అయితే ఈ రోజుల్లో నిశ్శబ్దమైన, పరిశుద్ధమైన రాత్రులు కనిపించుటయే లేదు. పగటిని పనికి, రాత్రిని విశ్రాంతికి దేవుడేర్పరచినప్పటికి; నేటి జనాంగము రాత్రిని పలువిధ పాపాలను జరిపించుటకు వాడుకొంటున్నారు. అర్ధరాత్రి దాటే వరకు వీధులలో జనసంచారము, హోటళ్లలో విందు కార్యక్రమాలు జరిపిస్తూ; రాత్రంతా తినుచు, త్రాగుచు, నాట్యమాడుచు దేవుని మరచువారుగా ఉన్నారు.

ప్రతి రాత్రి ఎన్నో దోపిడీలు, హత్యలు, మానభంగాలు జరుగుతూనే యున్నవి. ఈ గందరగోళాల మధ్య నిశ్శబ్దాన్ని కోరుకొనేవారు గాని, నిజ రక్షకుని గుర్తించేవారు గాని కనిపించుట లేదు. అవును, ఈ కాలం నోవహు దినాలను, లోతు దినాలను జ్ఞాపకము చేస్తున్నది! సమాధానము దొరకనివాటి యందు సమాధానము కొరకు వెదకుచు; జనులు సతమతమైపోయి, సమాధానకర్తయైన క్రీస్తుయొద్దకు రాకున్నారు. తమ మార్గాలను చెరుపుకొన్న ప్రజల మీదికి దేవుని ఉగ్రత రాగా; వరదలు, తుఫానులు, భూకంపములు, సునామీలు, అగ్నిపర్వతములు బ్రద్దలగుట వంటి



కార్యములు జరుగుట వలన మనుష్యులు మరింత భీభత్సతను పొంది, భయాక్రాంతు లగుచున్నారు. ఈ 21వ శతాబ్దములో 'సమాధానము' అనేది ఒక వింతగా కనబడుచున్నది. అది ఒక మాటగానే మిగిలిపోయింది గాని, అనుభవం కాలేదు. సమాధానకర్తయైన క్రీస్తు యొక్క కౌగిలిలోనికి రాకుండా, ఆయన యిచ్చు పాపక్షమాపణ పొందకుండా ఒక వ్యక్తి ఎలా సమాధానాన్ని పొందగలడు?

20వ శతాబ్దం ప్రపంచ యుద్ధంతో ప్రారంభమై, మరో ప్రపంచ యుద్ధంతో కొనసాగి ఆ తరమువారిని భయాక్రాంతులను చేసినది. ఆ శతాబ్దమంతా అనేక చిన్న చిన్న యుద్ధాలతో నడుస్తూ, ప్రస్తుతం మూడవ ప్రపంచ యుద్ధానికి ముమ్మరంగా సిద్ధపడుచు సర్వదేశాలు యుద్ధసామగ్రిని తయారుచేసుకొనుచున్నవి. సర్వప్రపంచ శాంతి సమైక్య సమావేశాలు అంటూ సమాధానం కోసం ప్రాకులాడుచున్నట్లే ఉంటూ మిస్సైల్స్ వంటి అణుగుండు ఆయుధాలను సమకూర్చుకొంటున్నారు.

ఇక సమాధానమెక్కడ ఉంటుంది? సమాధానకర్తను సిలువకు ఎక్కించిన సమూహమునే నేడును మనము చూడగలుగుచున్నాము! క్రీస్తును తృణీకరించిన వ్యక్తుల జీవితాలలో, కుటుంబాలలో, దేశాలలో సమాధానమెలా ఉంటుంది? అందుకే ఈ రోజు వ్యక్తిగత కలహాలు, కుటుంబ సమస్యలు, వీధి పోట్లాటలు, రాజకీయ పోరాటాలు ఎక్కువైపోవుచున్నవి. లైంగిక అపవిత్రత, విడాకులు, గర్భనిరోధాలు, ఆత్మహత్యలు వంటివి ఎక్కువై మనుష్యులు కలవరాలతో, కన్నీటితో నిండియున్నారు.

సమాధానాన్ని పాడుచేసేది పాపము. ఏదేను తోటలో పాపము ప్రవేశించిన మానవునిలో సమాధానం పోయి, భయాందోళనలు కలిగినవి. ఆదాము తన ఎముకలలో ఎముక, తన మాంసములో మాంసము అని చెప్పకొన్న తన భార్యపైనే "నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీ" (ఆదికాండము 3:12) అని నేరారోపణ చేయుట ప్రారంభించెను.

సమాధానాన్ని పాడుచేసే పాపము మన హృదయాలలో ఉన్నంతవరకు యుద్ధాలు జరుగకున్నా, అణుబాంబులు వాడకున్నా సమాధానము మాత్రము లేదు. మనం మిలిటరీ బలగాలతో ప్రపంచాన్ని లోపరచుకొన్నా, ప్రపంచమంతటిని ప్రజా స్వామ్యంతో ఒకే సామ్రాజ్యంగా మార్చుకొన్నా, మన శక్తులన్నీ ధారపోసి ప్రపంచాన్నే పరలోకంగా చేసుకొన్నా; మానవుడు మోసకరమైన తన క్రూరనైజంతో అలాంటి రాజ్యములోనికి అనుమతించబడితే మరల మొదటికొచ్చి యుద్ధములతో సమస్యలతో మిగులును. కనుక క్రీస్తు యిచ్చు నూతన హృదయాలను మనం పొందినప్పుడే క్రీస్తు అనుగ్రహించు సమాధానము మన హృదయాలను ఏలును. అప్పుడే మన కుటుంబాలలో, మన రాజ్యాలలో, ఈ ప్రపంచంలో సమాధానం నెలకొల్పబడుతుంది!

**మనవి**

మీరు పత్రిక రెన్యూవల్ చేసుకోకపోతే దయచేసి రెన్యూవల్ చేసుకొని పత్రిక కొనసాగింపుకు సహాయపడండి GPay/Phone ,Pay 95 0000 1111

క్రీస్తు యిచ్చు సమాధానము పొందుటకు ఇష్టపడక కల్లోలాలతో కొనసాగించా లని ఆశించే జనాంగాలను, రాజ్యాలను దేవుడు సమాప్తము చేయక మానడు. 20 శతాబ్దాలు సహనంతో భూమిమీద సమాధానము కొరకు ఎదురుచూచిన ప్రభువు ఈ శతాబ్దములోనే రారాజుగా రావచ్చును! ఇదిగో ఆయన వచ్చినప్పుడు భూమిమీద ఆయనకిష్టులైనవారికి సమాధానము, లేనివారికి సమాప్తము! ఇక వారి జీవిత దినములు సమాప్తమగును. వారు రక్షణ పొందు అవకాశము సమాప్తమగును.

“పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును" (II పేతురు 3:10). క్రీస్తు యిచ్చు సమాధానము సంగీకరించనివారందరు అపవాదికిని, వాని అనుచరులకును సిద్ధ పరచిన అగ్నిగుండములో పాలుపొందుదురు. అయితే ఆయన క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని తనకిష్టులైనవారికి సిద్ధపరచి, సమాధాన రాజ్యమును నెలకొల్పును. మరి నీవు సిద్ధమా?

-డా . యస్. జయపాల్

# క్రిస్మస్ విషయాలు

- 'క్రిస్మస్' అనే శబ్దము లాటిన్ భాషలో నుండి ఉద్భవించినది. క్రీస్తు కొరకైన ఒక మాస్ అని దాని అర్థం! 'మాస్' అనగా నేటివరకు రోమన్ కేథలిక్ వారి గుడిలో జరిగే ఆరాధన!
- ఆ దినాలలో డిశంబర్ 25ను ఒక పెద్ద పండుగగా జనులు ఆచరించేవారు. కాబట్టి ఆనాటి నాయకులు, పెద్దలు ఆలోచించి క్రీస్తు పుట్టుకను జ్ఞాపకము చేసుకొనుటకు డిశంబర్ 25న జరుపుకొనుచున్నారు. క్రీస్తు డిశంబర్ 25న పుట్టెనని నిరూపించుటకు వీలు లేదు కాని, ఆదియందు ఉన్న వాక్యము శరీర ధారియై కృపా సత్య సంపూర్ణుడుగా ఈ లోకములో జన్మించెననునది తిరుగులేని సత్యం! కాబట్టి మనకు క్రిస్మస్ పండుగ ముఖ్యం కాదు గాని, క్రీస్తు ముఖ్యము
- "Christ-Mas" అంటే 'క్రీస్తు ఆరాధన' అని అర్థము! గాని "Christmas"ను X-Mas గా మార్చి; X,Y,Z అంటే ఎవరిదో ఒకరి ఆరాధనగా మార్చుచున్నారు. క్రీస్తు లేని క్రిస్మస్ అర్థం లేనిది, వ్యర్థమైనది!
- క్రిస్మస్ కు ఫర్ చెట్టును అలంకరించే ఆచారము 10వ శతాబ్దం మధ్య జర్మనీలో ప్రారంభమైనది! ప్రపంచంలో అతి పెద్ద "క్రిస్మస్ ట్రీ" విల్లింగ్టన్ లోని హిల్లన్ పార్క్ లో ఉన్నది 91 అడుగుల ఎత్తున్న ఆ వృక్షం 120 చదరపు అడుగుల ప్రదేశంలో విస్తరించి ఉన్నది.
- క్రిస్మస్ ట్రీ ఉల్లాసాన్ని కలుగజేస్తున్నదే గాని, కల్వరి ట్రీ పశ్చాత్తాపాన్ని కలుగ జేయును. గనుక మనం క్రిస్మస్ ట్రీని గాక, కల్వరి ట్రీ అనగా కల్వరి సిలువనే కోరుకొందాం! - ఎడిటర్

ఈ పత్రిక ఉచితం కాదు ,కనీష వార్షిక విరాళము రూ:250/-





# జెఫన్యా గ్రంథము



## గ్రంథ వివరణ:

| | |
|---|---|
| గ్రంథకర్త | జెఫన్యా |
| కాలము | క్రీ.పూ. 640-612 |
| ముఖ్య అంశము | ప్రభువు దినము |
| అధ్యాయములు | 3 |
| వచనములు | 53 |
| ముఖ్య వచనములు | 1:14,15: 2:3 |

## గ్రంథ విభజన:

1:1- 2:3:
యూదాపై దేవుని కోపాగ్ని దినము
2:4-3:8:
ఇతర జనాంగములపై దేవుని కోపాగ్ని
3:9-3:20:
ఆశీర్వదించబడ్డ రాజ్యములో ఇశ్రాయేలీయులు

జెఫన్యా రాజవంశమునకు చెందినవాడు! హిజ్కియా రాజు యొక్క ముని మనుమడు జెఫన్యా అనగా 'యెహోవాచేత దాచబడినవాడు' అని అర్థము! పాపులను శిక్షించు దేవుని ఉగ్రత దినమున నీతిమంతులైన దేవుని పిల్లలు దాచబడుదురని జెఫన్యా ప్రకటించిన వర్తమానము అతని పేరుకు సరిపడినది (2:3). 'యెహోవా యొక్క దినము' అను మాట ఈ గ్రంథములో ఏడుసార్లు ఉన్నది. జెఫన్యా యూదా రాజైన ఆమోను కుమారుడగు యోషీయా కాలములో ప్రవచించాడు. ఇతని కాలములో యిర్మీయా, నహూము, హబక్కూకులు యూదావారి మీద ప్రవచించారు. ఈ గ్రంథములోని మూలపదము 'రోషము' (1:18; 3:8).

తన ప్రజల హృదయ పూర్వకమైన ప్రేమానురాగములు తనకే చెందవలెను. అట్లుగాక వారు విగ్రహములను ప్రేమించి, అన్యదేవతల వైపు తిరిగినచో దేవుడు తన రోషాగ్నితో తన పిల్లలను శిక్షించును. భార్యను ప్రేమించు భర్త యెడల భార్య అపనమ్మకముగా ఉండినచో ఆమె పట్ల అతని హృదయంలో రోషాగ్ని పుట్టును కదా! ఇట్టి రోషమునే జాన్ మిల్టన్ 'ప్రేమ నరకము' అని పేరు పెట్టెను. అపనమ్మకస్థురాలైన భార్యతో కాపురం భూమి మీద నరకమే గదా! అందువల్ల జెఫన్యా గ్రంథం మొదటిలో భయంకరమైన శిక్షలు, శాపాలు కనబడుచున్నవి. అయితే ఈ శ్రమలు ప్రేమ యొక్క పై పొర మాత్రమే! శ్రమల అడుగున మృదువైన ప్రేమ కలదు.

యూదా నాశనమునకు కొద్ది కాలము ముందే ఈ గ్రంథము ప్రవచింపబడినది. యెరూషలేమా, భయపడకుము; నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు; ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషించును, హర్షించును' (3:16-20) అని ప్రభువు పాడుచున్నట్లుండిన మధురమైన ప్రేమగీతము జెఫన్యాలో గలదు.

జెఫన్యా,యేసుక్రీస్తును రెండుసార్లు సూచించాడు (1:13; 1:15;మత్తయి 13:4 24:29). ఇది క్రీస్తు రెండవ రాకడ గురించి చెప్పబడినది. ఆయన పరిపాలన గురించి 3:15లో చూడగలము!

- ఎడిటర్



# యుక్త ప్రార్థన

"మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యము కాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు".

( రోమా 8:26)

"అనేకులకు యుక్తముగా ఎట్లు ప్రార్థించవలెనో తెలియదు. పెద్దపెద్ద మాటలతోను, చక్క చక్కటి మాటలతోను వివరించుచు; దేవునికి, చుట్టు ఉన్నవారికి బోధ చేయుచున్నట్టుగా ప్రార్థించుదురు. గుంపులో ఉన్నప్పుడు వ్యర్థమైన మాటలతో దీర్ఘ ప్రార్థనలు చేయుదురు. కాని, ఏకాంతముగా ఉన్నప్పుడు ఒక్క నిముషమైనను ప్రార్థన చేయరు. 'దేవా! నీకు స్తోత్రములు; ప్రభువా! నీకు స్తోత్రములు; నాయనా! తండ్రీ!' అను మాటలతోనే ప్రార్థనలు నింపుదురు.

అట్లు దీర్ఘ ప్రార్థనలు చేసి, 'అబ్బ! నేను చాలాసేపు ప్రార్థించితినని తృప్తి పడుదురు. కాని, నేనేమి ప్రార్థన చేసితిని? నా ప్రార్థనలోని గురి ఏమిటి? ఇంతసేపు చేసిన ప్రార్థన వలన నేనెటువంటి ఆధ్యాత్మిక మేలు పొందితిని? ప్రభువు నా హృదయములో పెట్టిన భారమేమిటి?' అని గ్రహింపరు.

కాని, నీవు ఆత్మతో ప్రార్థించినప్పుడు యుక్తముగా ప్రార్థించుదువు! ఆత్మతో చేసిన ప్రార్థన కొద్ది నిముషములు చేసినప్పటికిని నీవు బహుగా బలపడుదువు. నీ హృదయములోని అనుమానములు, సమస్యలు తీరిపోవును. ఆత్మలో ప్రార్థించునపుడు రానైయున్న శోధనలు ఎరిగి, నీకు తెలియకుండానే వాటి విడుదల కొరకు ప్రార్థించెదవు! ఆత్మలో ప్రార్థించినప్పుడు దేవుని చిత్తానుసారముగా ప్రార్థించెదవు!

ఇట్లు ఉచ్చరింప శక్యము కాని మాటలతో ప్రార్థనలు చేయుచున్నావా? ప్రభువు ఏకాంతముగా ఉన్నప్పుడు రాత్రంతయు ప్రార్థించెడివాడు. కాని, బహిరంగంగా ప్రార్థించినప్పుడు బహు క్లుప్తమైన ప్రార్థనలు చేసెను. సిద్ధపరచబడని హృదయములో నుండి వ్యర్థమైన దీర్ఘ ప్రార్థనలు వచ్చును; సిద్ధపరచబడిన హృదయములో నుండి క్లుప్త ప్రార్థనలు వచ్చును. గనుక హృదయము సిద్ధపరచుకొని యుక్త ప్రార్థన చేయుము! నీ మాటల ప్రార్థన కంటె నీ మూలుగుల ప్రార్థన దేవునికి ఇష్టము!

-డా . యస్. జయపాల్

మీ ప్రార్థన జీవితానికి అవసరమయ్యేపుస్తకములు అందుబాటులో ఉన్నవి దయచేసి మమ్మును సంప్రదించగలరు! సెల్ :8939393939

# ప్రేమలో స్వార్థం లేదు

అవి / ఇవి

# నిన్ను ప్రేమించిన యేసు ప్రభు

★ 1858 డిశంబర్ 22న క్రీస్తును అంగీకరించిన 'ప్లాటిమాన్' అనే ఒక స్త్రీ తాను రక్షించబడిన వెంటనే తన సంపన్న జీవితానికి వీడ్కోలు చెప్పి,చైనా దేశమునకు మిషనెరీ గా వెళ్ళి యాభై సంవత్సరముల పాటు అక్కడ మిషనెరీగా పనిచేసింది.

★ ఆమె త్యాగభరితమైన ప్రేమను ఆమె మాటల్లోనే చెప్పాలంటే -"ఒకవేళ నాకు వెయ్యి జీవితాలుంటే వాటన్నిటిని చైనా స్త్రీల కోసం ఉపయోగిస్తాను" అనేది.

★ ఈనాడు అనేకులు కనపరిచే ప్రేమలో త్యాగము లోపించి ఉంది. 'ఏమి ఇవ్వాలా?' అనేది ప్రేమ; 'ఏమి పొందాలా? అనుకొనేది స్వార్థము. ఈనాడు ప్రేమకంటే స్వార్థమే 'ప్రేమ' అనే పేరుతో చలామణి అవుతున్నది.

★ యాభైశాతం మంది 'స్వార్థాన్ని విడనాడుట' అనే విషయములో కొద్దిగా పరిచయం కలిగియున్నారు. అయినా వారు కూడా వారి నిస్వార్థం సరిగా గుర్తింపబడ లేదనో లేక వేరే మరొక కారణం చేతనో దేవుడు వారికిచ్చిన బహుమానాన్ని పాడు చేసుకొంటున్నారు.

★ క్రిస్మస్ కాలంలో పరిపూర్ణమైన ప్రేమను కలిగియుందాం! ఫలితం కోసం ఎదురుచూడని విశ్వాస సహితమైన ప్రేమను సంపాదించుకొందాం! "మనము దేవుని ప్రేమించితిమని కాదు,తానే మనలను ప్రేమించి,మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది".(I యోహాను 4:10)

★ ఒకసారి ఒక కుక్క తన యజమానుని విడిచి వెళ్ళిపోయినది. అలా వెళ్లిపోయిన ఆ కుక్కకు ఆహారము దొరకలేదు. శరీరం అంతా గజ్జిపుండ్లు లేచాయి. ఆకలితో అలమటిస్తూ, రోగముతో బాధపడుతూ ఒక వంతెనపై నడుస్తూ ఉండగా అది కళ్ళు తిరిగి క్రింద పడిపోయి బురదలో దిగబడి పోయినది.

★ ఇంతలో ఎవరో ఒక ప్రకాశమానమైన తెల్లనివస్త్రములను ధరించిన మహానుభావుడు ఆ వంతెనపై నడిచి వెళ్తుండగా, ఆయన దృష్టి లో బురదలో దిగబడిపోయిన ఆ కుక్కపై పడినది. దాని దీనావస్థను చూచి;కనికరముతోకలిగిన హృదయుడై ఆ ధవళ వస్త్రధారి బురదలోకి దిగాడు. చావు బ్రతుకులలో ఉన్న ఆ కుక్కను తన రెండు చేతులతో పట్టుకొని,పైకి లేవనెత్తి, భుజములపై వేసుకున్నాడు.

★ అందువలన అతని శిరస్సు, ముఖము, అతను ధరించిన తెల్లని వస్త్రములు,అతని శరీరమంతయు బురద మయమైనవి. అలాగే పాపాత్ములైన మనలను పాపపు బురధి నుండి, జిగట గల దొంగ ఊబి నుండి రక్షించుటకై ఏ పాపమెరుగని ఆ పావన మూర్తి పాపముగా చేయబడ్డాడు. పాప లోకములో ఉన్న మనలను రక్షించుటకు మన ప్రభువు పరలోకము వదిలి ఈ లోకములో జన్మించాడు

- ఎడిటర్



ప్రతిరోజు యూట్యూబ్ లో వచ్చే కార్యక్రమాలను వీక్షించుటకు
DR JAYAPAUL YOUTUBE
Page ను subscribe చేసుకోండి
Like Comment Share
Subscribe



బైబిలు లోని పదాలకు :

# అర్థాలు తెలుసుకోందాం!

గత సంచిక తరువాయి

| | | | | |
|---|---|---|---|---|
| 1301 | బారియహు | = | దేశదిమ్మరి | (I దిన 3:22) |
| 1302 | బారూకు | = | ధన్యుడు, శ్రేయస్కరుడు | (నెహెమ్యా 3:20; యిర్మీయా 32:12) |
| 1303 | బాలత్బెయేరు | = | బావి యొక్క యజమానురాలు | (యెహోషువ 19:8) |
| 1304 | బాలా | = | యజమానురాలు | (యెహోషువ 15:9,10) |
| 1305 | బాలాకు | = | నశింపజేయువాడు, వట్టిది | (సంఖ్యా 22:2; యెహో 24:9) |
| 1306 | బాలాతా | = | యజమానురాలి స్థితి | (యెహోషువ 19:40-46) |
| 1307 | బాశెమతు | = | సుగంధము, సువాసన గలది | (ఆది 26:34 ; 36:3) |
| 1308 | బాషాను | = | విశాలమైనది, ఫలవంతమైనది | (సంఖ్యా 21:33 ; కీర్తన 22:12) |
| 1309 | బ్లాస్తు | = | చిగురు | (అపొ. కార్య 12:20) |
| 1310 | బింహాలు | = | సున్నతి పొందినవాడు | (I దిన 7:33) |
| 1311 | బిక్రి | = | జ్యేష్టుడు, యౌవనుడు | (IIసమూయేలు 20:1,2) |
| 1312 | బిగ్తా | = | ద్రాక్ష గానుగలోనివాడు | ( ఎస్తేరు 1:11) |
| 1313 | బిగ్తాను | = | అదృష్ట దానము | ( ఎస్తేరు 2:21) |
| 1314 | బిజ్తా | = | దోపుడు సొమ్ము | (ఎస్తేరు 1:11) |
| 1315 | బిజ్యోత్యాబాలా | = | యెహోవా ఒలీవ స్థలము | (యెహోషువ 15:20-32) |
| 1316 | బిత్యా | = | యెహోవా కుమార్తె | (1 దిన 4:18) |
| 1317 | బిత్రోను | = | లోయ, విభజింపబడిన స్థలము | (II సమూయేలు 2:29) |
| 1318 | బిద్కరు | = | పొడుచుట | (II రాజులు 9:25) |
| 1319 | బిన్యా | = | సంచరించువాడు | (1 దిన 8:37 ; 9:43) |
| 1320 | బిన్నూయి | = | కట్టడము, కుటుంబీకుడు | (ఎజ్రా 8:33; నెహెమ్యా 3:24) |
| 1321 | బిర్జాయొతు | = | గాయములు, సందులు, ఒలీవ గానుగ | (I దిన 7:31) |
| 1322 | బిర్శా | = | దౌర్జన్యము, మోటువాడు | (ఆది 14:2) |
| 1323 | బిల్గయి, బిల్గా | = | నా ఆదరణ, నా సంతోషము | (నెహెమ్యా 10:8) |
| 1324 | బిల్దదు | = | వాదించువాడు, వివాద పుత్రుడు | (యోబు 2:11; 8:1) |
| 1325 | బిలాము | = | జనుల ప్రభువు, ప్రజాధిపతి | (సంఖ్యా 22:5; ప్రకటన 2:14) |

(సశేషం )

- ఎడిటర్

అందరికి:



# నిజమైన ఆరాధన

"వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను, ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి".

(మత్తయి 2:10,11).

జ్ఞానులు ప్రభువును ఆరాధించుట ఇక్కడ చూచుచున్నాము! వారు ఆయనను ఆరాధించుటకు ఎంతో దూరము నుండి, ఎంతో ప్రయాసతో వచ్చిరి. ఆ శిశువును చూచి సాగిలపడిరి, ఆయనను పూజించిరి, పెట్టెలు విప్పి కానుకలు యిచ్చిరి.

ప్రభువును ఆరాధించుటకు మనము మన ఇండ్లను, మన ఇష్టములను, సమస్తమును విడిచిపెట్టవలెను. సంపూర్ణముగా ఆయన చిత్తమునకు అప్పగించుకొనవలెను.అదే సాగిలపడుట! ప్రభువా, నీవు అనంతుడవు, నేను దౌర్భాగ్యుడను; నీవే నా దిక్కు, నీవే నా సమస్తము అని సాగిలపడుట ఆరాధన! మనకున్న శ్రేష్ఠమైనవాటిని తీసి ఆయనకు ఇవ్వవలెను. అంటే ఇక ఆయనకు మించి మనకు విలువైనది ఏమియు లేదని గుర్తు!

గాని, నేడనేకులు శ్రమయు, ప్రయాసము లేకుండా ప్రభువును ఆరాధించుటకు ప్రయత్నిస్తున్నారు. ఆయనకు లోబడకుండా, ఆయనను ప్రభువుగా నీ జీవితములో అంగీకరించకుండా ఆరాధించినా అది ఎగతాళే గాని, ఆరాధన కాదు! ఈ క్రిస్మస్ దినములలో ఎంతో డబ్బు బట్టలకు,తిండికి ఖర్చు పెట్టెదరు గాని; వారి పెట్టెలు విప్పి కొంతయైనా ఆయన సేవ నిమిత్తము, పేదలకు క్రీస్తు ప్రేమను చూపు నిమిత్తము వాడరు. మరి క్రిస్మస్ ఆచారమా? ఆరాధనా?

వారు పెట్టెలు విప్పి బంగారు, సాంబ్రాణి, బోళములను సమర్పించిరి. బంగారము దైవత్వానికి, సాంబ్రాణి ప్రార్థనా జీవితానికి, బోళము శ్రమలకు సాదృశ్యముగా ఉన్నవి! క్రీస్తు దైవత్వాన్ని గ్రహించి విశ్వాసముతో విలువైన, శ్రేష్ఠమైన కానుకలతో ప్రభువును ఆరాధించిరి గాని; నేటి క్రైస్తవులు జీవము లేని 'క్రిస్మస్ ట్రీ'తో; క్రొత్త బట్టలు, తినుబండారములతో సాంప్రదాయపరమైన పండుగను ఆచరిస్తున్నారు. యేసుక్రీస్తు మన జీవితములో జన్మించిన దినమే నిజ క్రిస్మస్! విరిగి నలిగిన హృదయమనే కానుకతో ఆయనను ఆరాధించుటయే నిజమైన ఆరాధన! రండి! ఆత్మతో, సత్యముతో ఆయనను ఆరాధించుదము!

- ఎడిటర్



# ఆయన అడుగులలో అడుగేసి నడుద్దాం!

'మీరు మీ సొత్తు కాదు, మీరు విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి' ( I కొరింథీ 6: 19,20) అన్నది మనమెప్పుడూ గుర్తుంచు కోవాలి! 'ప్రేమ బానిసలము, ప్రభు యేసు ప్రేమ బానిసలము; ఆయన చెప్పిందే చేస్తాము, ఆయన అడుగుల్లో అడుగేసి నడుస్తాము' అన్న దైవజనుడైన ఆరార్కే మూర్తి గారి మాటలు జ్ఞాపకం చేసుకొందాం!

మనలను మనం ప్రభువుకు బానిసలుగా అప్పగించుకొన్నప్పుడు, మనలను ఆయన కుమారులుగా స్వీకరిస్తాడు! దేవుడు వాడుకొన్న బలహీనులు బలవంతు లౌతారు! ఆయన నిన్ను నన్ను వాడుకోవాలని ఆశిస్తున్నాడు. ఆయన అసాధారణమైన కార్యములు చేయుటకు, సాధారణమైన వ్యక్తులను వాడుకొంటాడు ( I కొరింథీ 1:26-29).

మనము దేవునిని వాడుకోకూడదు. ఆయనే మనలను వాడుకోవాల! దేవునికి కావలసినది పద్ధతులు కాదు, ఆయనకు లోబడే వ్యక్తులే! దేవుని చేతులలో నీవు వాడబడుతున్నప్పుడు, అది ఆయన గొప్పతనమే గాని, నీ సామర్థ్యత కాదు గదా! అందుకే దేవుడు నిన్ను వాడుకొనే కొలది మరింతగా నిన్ను నీవు తగ్గించుకొని ఆయనకు లోబడియుండాలి!

అయితే ఈ రోజుల్లో ఎందరో తమ స్వార్థం కొరకు దేవునిని వాడుకొనడం; దేవునిని మహిమపరుస్తున్నాను అంటూనే దేవుడిచ్చిన జ్ఞానమును బట్టి, బలమును బట్టి, ఐశ్వర్యమును బట్టి, అభివృద్ధిని బట్టి అతిశయించటం చూస్తున్నాము (యిర్మీయా 9:23). అయితే మనం మనకు కలిగిన అభివృద్ధి, ఆశీర్వాదము, జ్ఞానము, ఐశ్వర్యములను బట్టి అతిశయింపక; మన ప్రాణమును, మన సకల మార్గములను ఏ దేవుని వశములో ఉన్నవో ఆయన యందు అతిశయిద్దాం! (దానియేలు 5:23).

దేవుని ఆశీర్వాదాలకు అలవాటుపడిన మనం ఆయన ప్రేమను చులకన చేయక, ఆయన ఆజ్ఞలను మీరక ఆయన చెప్పిందే చేద్దాం! ఆయన అడుగుల్లో అడుగేస్తూ ఈ నూతన సంవత్సరంలో ప్రవేశిద్దాం! ఆయన సాక్షులుగా జీవిద్దాం!

మీ కందరికీ ఆనందకరమైన, అర్థవంతమైన క్రిస్మస్ మరియు అత్యంత ఆశీర్వాదకరమైన నూతన సంవత్సరపు శుభాకాంక్షలు! 2025

ఈ పత్రిక ఉచితం కాదు ,వార్షిక విరాళము 250/- పంపి క్రమముగా పొందుకోగలరు GPAY & PHONE PAY 9100100888



# ప్రశ్న - జవాబు

## ప్రశ్న : యేసు క్రీస్తు 12 యేండ్ల వయస్సు నుండి 30 యేండ్ల వయస్సు వరకు ఎక్కడ ఉండెను? ఏమి చేసెను? బైబిల్ లో ఆ సంగతులు ఎందుకు వ్రాయబడలేదో తెలియజేయండి?

**జవాబు:** యేసుక్రీస్తు గురించి, ఆయన చేసిన బోధలు మరియు కార్యములను గురించి వివరించి వ్రాయాలంటే భూలోకమైనను చాలదు (యోహాను 21:25) అని బైబిలులో వ్రాయబడినది.

బైబిలులోని నాలుగు సువార్తలలో ఉన్న; 89 అధ్యాయాలలోను ఆయన జననం విషయము కేవలము 4 అధ్యాయాలలో మాత్రమే వ్రాయబడి యున్నది. కన్యక గర్భం ధరించుట; తూర్పున నక్షత్రం ఉదయించుట; జ్ఞానులు, గొల్లలు పశువుల పాకను దర్శించుట వ్రాయబడెను (మత్తయి 1:18-2:23; లూకా 1:26-2:20). ఆ తరువాత ఆయన 8వ దినమున దేవాలయములోనికి తీసుకొని రాబడుట; అన్న, సుమెయోనులు రక్షకుడైన క్రీస్తును శిశువుగా ఉన్నప్పుడే మెస్సీయగా గుర్తించుట వ్రాయబడియుండెను (లూకా 2:21-39).

8వ రోజు నుండి యేసుక్రీస్తు యొక్క 12 యేండ్ల వయసు వరకు జరిగిన సంగతులన్నీ ఒక్క వచనములో వ్రాయబడియుండెను (లూకా 2:40). యేసుక్రీస్తు పుట్టిన తరువాత 8వ దినమున జరిగిన సంగతి 19 వచనాలలో వివరించబడగా; 12 యేండ్ల చరిత్ర ఒక్క వచనంలో వ్రాయబడింది. 12వ యేట జరిగిన సంగతి అనగా ఆయన దేవాలయములో బోధకుల మధ్య కూర్చుండి, వారి మాటలు ఆలకించి ప్రశ్నలు అడుగుట; యేసుక్రీస్తు మాటలు విన్నవారు విస్మయమొందుట; తల్లిదండ్రులు ఆయనను వెదకుచు వచ్చుట వ్రాయబడి యుండెను (లూకా 2:40-52).

ఆయన ముప్పై యేండ్ల ఈడు గలవాడుగా ఉన్నప్పుడు సేవ ప్రారంభించుట వ్రాయబడియుండెను (లూకా 3:23). ఈ మధ్య కాలము ఆయన ఏమి చేయుచుండెను? అన్న ప్రశ్నకు, ఆయన నజరేతులో తన తల్లిదండ్రులకు లోబడి; జ్ఞానమందు, వయస్సునందు, దేవుని దయయందు, మనుష్యుల దయయందు వర్ధిల్లుచుండెను అని (లూకా 2:51-52)లో చూడగలము!

బాలుడైన యేసును గూర్చి ప్రాముఖ్యము కాదు గాని, సిలువలో బలియైన యేసును గూర్చి తెలుసుకొనుట చాలా ముఖ్యం! ఆయన చేసిన రక్షణ కార్యము మనకు అవసరము! కాబట్టి ఆయన జనన విషయం కేవలం 4 అధ్యాయాలలోను, మూడున్నర సంవత్సరముల పరిచర్యను గురించి 58 అధ్యాయాలలోను వ్రాయబడగా; ఆయన జీవితములోని చివరి 8 రోజుల సిలువ చరిత్ర 27 అధ్యాయాలలో వ్రాయబడియున్నది. ఆయన పునరుత్థానుడై ఆకాశమునకు ఆరోహణమైనాడని, దేవుని కుడి పార్శ్వమందు కూర్చుండి మన కొరకు విజ్ఞాపన చేయుచున్నాడని, ఆయన త్వరలో రానైయున్నాడన్న సంగతి సువార్త పత్రికలలో అనేకచోట్ల వ్రాయబడి యున్నది (అపో.కార్య. 1:9; రోమా 8:34; ప్రకటన 22:7,12).

-ఎడిటర్





# క్రొత్త సంవత్సర ప్రార్థన

- ప్రియ ప్రభూ! ఈ క్రొత్త సంవత్సరానికి నేను కోరేది ఒకే ఒక్క కోరిక!
- ఇహలోక సంబంధమైన విషయాలను గాని, సంతోషాన్ని గాని కోరను. నన్ను నీవెలా నడిపించాలనుకొంటున్నావో తెలుసుకోగోరను. గాని, నిన్ను సంతోషపెట్టడానికి ఏమి చేయాలో నాకు బోధించు! దినచర్యలతో నీ కంగీకారమైన విధులను నిర్వర్తించడం నాకు బోధించు!
- ప్రియ ప్రభూ! కొద్దిలోనే నేను విశ్వసనీయునిగా ఉండేలా నన్ను రూపొందించు! ఆ విధముగా నా దినచర్య అంతటి ద్వారా నిన్ను రంజింపజేయనిమ్ము!
- ఈ సంవత్సరమంతా నిన్ను మెప్పించాలనుకొంటున్నాను; నేను మాటలాడే ప్రతి మాట ద్వారా నా పెదవులను నీ స్వాధీనములోనికి తీసుకో! దినదినము క్రోధ పూరితమైన అవివేకపు మాటల నుండి నన్ను దూరం చేయి! నిత్యము నిన్ను సంతోషపెట్టే మాటలు తప్ప దుష్ట పలుకులు నా నోట రానీయకు! రోజూ నేనేమి చేయాలో అది మాత్రమే గాక, ఏమి మాట్లాడాలో కూడా తెలియజేయి!
- నా హృదయాన్ని శుద్ధీకరించమని, ప్రతి ఆలోచనను పవిత్రపరచమని కోరుచున్నాను. ప్రతి తలంపు, ప్రతి కోరిక పవిత్రమైనదిగా, పరిశుద్ధమైనదిగా ఉండేలా చేయి!
- ప్రతి విషయంలో నిన్ను ఆనందింపజేసే అంశమే ఉండాలని కోరుకొంటున్నాను. ప్రతి దినము నీతో నడిచేలా మార్గదర్శకమైన నీ స్వరాన్ని వినాలని అభిలషిస్తున్నాను.
- ప్రియ ప్రభూ! నీకు చెవియొగ్గి విధేయుడను కాగల సంసిద్ధతను దయచేయి! అప్పుడే ఈ క్రొత్త సంవత్సరము నాకు శుభ సంవత్సరము కాగలదు. ఆమేన్!



# కల్వరి ప్రచురణలు

| | | |
|---|---|---|
| 01. | బైబిల్లోని 66 పుస్తకాలలో క్రీస్తు | 100.00 |
| 02. | బైబిల్లోని పదాలకు అర్థాలు | 100.00 |
| 03. | కల్వరి సిరులు | 100.00 |
| 04. | ఫలించుటకు సహకారి (NO STOCK) | 100.00 |
| 05. | మీకు తెలుసా (NO STOCK) | 100.00 |
| 06. | గొప్ప పలుకులు | 100.00 |
| 07. | జ్ఞానవంతురాలు - మూఢురాలు | 100.00 |
| 08. | కొనియాడబడిన స్త్రీలు (NO STOCK) | 100.00 |
| 09. | యవ్వనుడా నీ గమ్యమేది | 100.00 |
| 10. | రాజుల చరిత్ర | 100.00 |
| 11. | కరుణ కథలు | 100.00 |
| 12. | సువార్త కథలు | 100.00 |
| 13. | అగ్ని సందేశాలు | 100.00 |
| 14. | దేవుని వాక్య ధ్యానాలు | 100.00 |
| 15. | ప్రసంగ సాగరం | 100.00 |
| 16. | ఉజ్జీవ ప్రసంగాలు | 100.00 |
| 17. | ప్రసంగ జ్వాలలు | 100.00 |
| 18. | ప్రకటన సందేశాలు | 100.00 |
| 19. | కల్వరి యోధులు | 100.00 |
| 20. | సిలువ సాక్షులు | 80.00 |
| 21. | దేవుని జతపనివారము | 50.00 |
| 22. | హృదయ రహస్యాలు | 80.00 |
| 23. | ప్రభువా!నీ అడుగుజాడలలో | 50.00 |
| 24. | నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే (NO STOCK) | 100.00 |
| 25. | సిలువ మూర్తి శిస్యులు | 40.00 |
| 26. | ఆత్మఫలమేమనగా | 40.00 |
| 27. | క్రీస్తు ప్రేమ కథలు | 40.00 |
| 28. | ప్రభువా ప్రార్థన నేర్పుము | 45.00 |
| 29. | ప్రియుడా ప్రార్థించు | 45.00 |
| 30. | ఉపవాస ప్రార్థనా శక్తి రహస్యం (NO STOCK) | 45.00 |
| 31. | హృదయ పరిశోధన | 40.00 |
| 32. | ఏది నీ మార్గం | 40.00 |
| 33. | ప్రత్యక్షపు గుడారములో క్రీస్తు | 40.00 |
| 34. | యేసులో సురక్షత | 30.00 |
| 35. | నేను ఉన్నవాడను | 40.00 |
| 36. | గుంట నక్కలు పట్టుకొనుడి | 45.00 |
| 37. | సిలువ ప్రేమ | 40.00 |
| 38. | అంత్యదినాలలో | 40.00 |
| 39. | హృదయ పరీక్ష | 30.00 |
| 40. | నిజ క్రైస్తవులు | 40.00 |
| 41. | చిన్నవి నాలుగు కలవు | 40.00 |
| 42. | పండుగలు అప్పుడు ఇప్పుడు | 30.00 |
| 43. | సమస్యల్లో ఉన్నారా? | 40.00 |
| 44. | ప్రభువా నీ చిత్తములో సాగనిమ్ము | 30.00 |
| 45. | ప్రభువా ఆత్మల భారమిమ్ము | 30.00 |
| 46. | ప్రభువా పరిశోధించుము | 30.00 |
| 47. | ప్రభువా కనికరించుము | 30.00 |
| 48. | ప్రభువా నన్ను వాడుకొనుము | 30.00 |
| 49. | ప్రభువా విరిగిన హృదయమిమ్ము (NO STOCK) | 30.00 |
| 50. | విత్తువాని ఉపమానము | 30.00 |
| 51. | కృపగల ఉపదేశములు | 100.00 |

ఈ పుస్తకములన్నింటిని మీరు చదవగోరినట్లైతే కనీస
విరాళము రూ.3000/-(పోస్టేజ్ కలిపి ) పంపి పొందగలరు
ఇప్పుడు మీ రుసుమును G-Pay/Phonpe ద్వారా పంపించవచ్చును

9100 100 888  95 0000 1111



వర్తమానం:

# బేత్లెహేమా! నీవు అల్పమైనదానవు కావు!

బేత్లెహేము అనగా 'రొట్టెల ఇల్లు' అని అర్థము! యాకోబు యొక్క ప్రియమైన భార్యయైన రాహేలు ఇచ్చట పాతిపెట్టబడెను (ఆదికాండము 35:19). ఈమె "నాకు గర్భఫలమునిమ్ము లేనియెడల నేను చచ్చెదనని" (ఆదికాండము 30:1) పెట్టిన మొర ఆత్మీయ బిడ్డల కొరకు అన్నట్లుగాను, రక్షకుడు కావాలని అంగలార్చినట్లు గాను ఉండెను. ఈ బేత్లెహేము నందే నయోమి, ఎలీమెలెకులు జీవించిరి (రూతు 1:1,2). ఆస్తిపరుడైన బోయజు ఈ స్థలమునకు చెందినవాడే (రూతు 2:1). పాపముతో బంధించబడియున్నవారిని, అనాథలుగా ఉన్నవారిని విడిపించి, రక్షించుటకు రానైయున్న యేసుప్రభువుకు ముంగుర్తుగా ఈ బోయజు ఉండెను.

అలాగే "బేత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములలో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును" (మీకా 5:2) అని మీకా ప్రవచించిన రీతిగా యేసుప్రభువు బేత్లెహేము గ్రామములో జన్మించెను (మత్తయి 2:1).

ప్రపంచ ఖండములలో ఆసియా పెద్దది! ఈ ఖండములో చిన్న, పెద్ద దేశములు మొత్తము 76 కలవు! ఆసియా ఖండము మిగిలిన ఖండములకు మధ్యగా నున్నది. ఆసియా ఖండములోని చిన్నదేశమే పాలస్తీనా! ఇది మధ్యధరా సముద్రమునకు, అరేబియా ఎడారికి మధ్య 70 మైళ్ళ వెడల్పు, 145 మైళ్ళ పొడవు కలిగియుంది! పాలస్తీనా దక్షిణ భాగములో ఉన్న ఇశ్రాయేలుకు యెరూషలేము ముఖ్య పట్టణము. ఈ యెరూషలేము ప్రక్కనే ఇంచుమించు ఆరు మైళ్ళ దూరములో ఉన్న చిన్న గ్రామమే బేత్లెహేము !

లోక రక్షకుడైన యేసు బేత్లెహేము లో జన్మిస్తాడన్న సత్యాన్ని పాతనిబంధన ప్రవక్తలు ప్రవచించినట్లుగా ఇంచుమించు 2024 సంవత్సరముల క్రితము జగద్రక్షకుడైన యేసుక్రీస్తు సర్వమానవులను జన్మ, కర్మ పాపముల నుండి విడిపించి రక్షించు టకు బేత్లె హేము గ్రామములో కన్యకకు జన్మించి ముప్పైమూడున్నర సంవత్సరములు యెరూషలేము ప్రాంతములో సంచరించి; కుంటివారికి కాళ్ళు, అంధులకు దృష్టి, అపవిత్రాత్మలచేత పీడింపబడువారికి విడుదల, సమాధానములేనివారికి సమాధా నము అనుగ్రహించి; సర్వలోక పాపపరిహారార్థము తన ప్రాణమును సిలువపై బలిపెట్టి, సమాధి చేయబడి, మూడవ దినమున మృత్యుంజయుడై లేచి, వారిని ఆశీర్వదించి, ఈ సంగతులకు మీరే సాక్షులు మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి (మార్కు 16:15) అని చెప్పి పరలోకమునకు ఆరోహణుడయ్యెను

ప్రభువైన యేసుక్రీస్తు జన్మించిన ఇశ్రాయేలు దేశం ప్రస్తుత ప్రపంచంలో అభివృద్ధి సాధించినది! "అరణ్యమును ఎండిన భూమియు సంతోషించును అడవి ఉల్లసించి కస్తూరి పుష్పము వలె పూయును" (యెషయా 35:1).

\- ఎడిటర్

సందేశం:



# నజరేతు నుండి మంచిదేదైనా రాగలదా?

యేసుప్రభువు జన్మించిన దినములలో హేరోదు రాజు ఆ శిశువును సంహరింపవలెనని, నేను తప్ప వేరొక రాజు ఉండకూడదని తలంచెను. అయితే ప్రభువు దూత యోసేపుకు ప్రత్యక్షమై - నీవు లేచి ఆ శిశువును, తల్లిని వెంటబెట్టుకొని ఐగుప్తునకు పారిపోయి నేను నీతో చెప్పువరకు అక్కడే ఉండుమని చెప్పెను. ఆ మాట ప్రకారమే యోసేపు బాలుడైన యేసును, మరియమ్మను వెంటబెట్టుకొని ఐగుప్తునకు వెళ్లెను. "ఐగుప్తులో నుండి నా కుమారుని పిలిచితిని" (హోషేయ 11:1; మత్తయి 2:15) అను వాగ్దానము నెరవేరెను.

ఒకప్పుడు ఐగుప్తు దేశములోనే ఇశ్రాయేలీయులు బానిసలుగా బ్రతికిరి. అయితే అదే ఐగుప్తు దేశమును కన్య మరియమ్మకు జన్మించిన యేసును సంరక్షించ గల కంచుకోటగా దేవుడు వాడుకొనెను. దేవుని ఏర్పాట్లు, ఆయన ఆలోచనలు ఎంతో గంభీరములు! మూయబడిన ద్వారాలు, అన్యుల ప్రదేశాలు ప్రభువు ద్వారానే తెరువబడగలవనే సత్యాన్ని ఇక్కడ మనము నేర్చుకొనగలము!

తరువాత దేవునిచేత బోధింపబడినవాడైన యోసేపు యేసును, మరియను తీసుకొని గలిలయ ప్రాంతములకు వెళ్లి నజరేతునకు వచ్చి అచ్చట కాపురముండెను. "ఆయన నజరేయుడనబడునని ప్రవక్తలు చెప్పిన మాట నెరవేరునట్లు ఈలాగు జరిగెను" (మత్తయి 2:23). నజరేతు నుండి మంచిదేదైనా రాగలదా? అని నజరేతు వాడైన నతనయేలు ఆశ్చర్యపడెను (యోహాను 1:46). యేసుప్రభువు ముప్పై సంవత్సరముల వరకు అక్కడే జీవించటం వల్ల ఆ ప్రదేశాల్లో దేవుని ఉనికి తొణికిసలాడింది.

నజరేతు అనగా 'చిగురు' అని అర్థము! గలిలయ ప్రాంతానికి దక్షిణంగా సముద్రమట్టానికి 1150 అడుగుల ఎత్తున ఈ నజరేతు ఊరు ఉంది! ఈ కొండ శిఖరాన్ని ఎక్కి చూస్తే మంచుతో కప్పబడిన హెర్మోను శిఖర దృశ్యాలు ఎంతో అందంగా కనిపిస్తాయి! అక్కడి నుండి మూడు మైళ్ళ దూరంలోనే ప్రవక్తయైన యోనా స్వగ్రామము గత్హేపెరు ఉంటుంది (II రాజులు 14:25). దక్షిణంగా ఉన్న యొర్దాను నది మొదలుకొని మధ్యధరా సముద్రము వరకు ఇశ్రాయేలీయులు సంచరించుచు ప్రవేశించిన ప్రదేశాలు ఉంటాయి!

నజరేతుకు పడమరగా పది మైళ్ళ దూరంలో కర్మెలు శిఖరం కనబడుతుంది! ప్రవక్తయైన ఏలీయా ఆకాశము నుండి అగ్ని దింపి యెహోవాయే దేవుడని నిరూపించి, బయలు ప్రవక్తలను హతమార్చిన స్థలమిది (I రాజులు 18:17-40).

అలాగే ఏలీయా దర్శించిన షూనేము పట్టణము, ఫిలిష్తీయులు సౌలును ఓడించిన గిల్బోవ శిఖరము, కీషోను నది మొదలైన ప్రముఖ ప్రదేశాలన్నీ నజరేతు ప్రాంతములోనివే! ప్రభువు సంచరించిన ఆ ప్రదేశాలన్నీ అద్భుతమైన రీతిగా ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, అభివృద్ధిని పొందాయి.

మనం కూడా మన హృదయ సీమలలో ప్రభువును సంచరించునట్లు చేసినచో, ఈ క్రిస్మస్ దినాలు మొదలుకొని సర్వకాలము ఆయన యిచ్చు ఆనందాన్ని అనుభవించగలము!

-డా. యస్.జయపాల్



# ఈ క్రొత్త సంవత్సరములో ఇక మీదట నేను

- పౌలు వాలే గతించిన వాటిని మరచి ముందుకు కొనసాగుతాను!
- దావీదు వలె సహాయం కొరకు దేవుని తట్టు కన్నులెత్తుతాను!
- అబ్రాహాము వలె స్థిర నిశ్చయముతో నా దేవుని యందు విశ్వసిస్తాను!
- హనోకు వలె అనుదినము పరలోకపు తండ్రితో సహవాసం చేస్తాను!
- మోషే వలె తాత్కాలిక పాపపు సుఖాలకై తాపత్రయపడక శ్రమిస్తాను!
- యోబు వలె అన్ని పరిస్థితులలో ఓరిమి వహించి విశ్వాసిగా నిలుస్తాను!
- యోసేపు వలె దౌష్ట్యానికి దూరముగా ఉంటాను !
- గిద్యోను వలె మిత్రుల సంఖ్య తగ్గిపోయిన ముందుకు సాగుతాను !
- అంద్రెయ వలె నా సోదరులను క్రీస్తు నొద్దకు నడుస్తాను !
- ఇదే నా నిర్ణయము


## మెమోరీ కార్డ్స్ & పెన్ డ్రైవ్స్

- ★ సందేశాలు సంగీతాలు -యెరూషలేము (60 గంటలు)
- ★ మీకు తెలుసా -మన్నా మనకు (60 గంటలు)
- ★ కల్వరి సునాద గీతములు (60 గంటలు)

SPECIAL OFFER
ఒక్కొక్క దాని వెల రూ: 1000/-
తగ్గింపు ధరలో రూ: 700/-

వివరముల కొరకు:
8939393939 (10 AM - 10 PM)




## కనుక్కోండి చూద్దాం

01. ఏ రాజు యొక్క ఇనుప మంచము తొమ్మిది మూరల పొడవు, నాలుగు మూరల వెడల్పు ఉన్నది?
02. యరొబాముకు ఎంతమంది పరాక్రమ శాలులు ఉండిరి?
03. ఎటువంటి వింతైన స్థలములో ఒక బలశాలికి తేనెపట్టు దొరికెను?
04. టెకేల్ అనగా నేమి?
05. నెహెమ్యా ఉద్యోగమేమి?

జవాబులు : 01. ఓగు (ద్వితియో 3:11) 02. ఎనిమిది లక్షల మంది (II దిన 13:3) 03. సింహపు కళేబరములో (న్యాయది 14:8) 04. ఆయన నిన్ను త్రాసులో తూచగా నీవు తక్కువగా కనబడితివి (దానియేలు 5:26) 05. రాజుకు గిన్నె అందించుట (నెహెమ్యా 1:1)



# బ్రతుకును పాడుచేసుకోకు

భక్తుడైన మోషే కీర్తన ౯౦:౧౨లో "మాకు జ్ఞాన హృదయము కలుగునట్లు చేయుము, మా దినములు లెక్కించుట మాకు నేర్పించుము". ఈ సంవత్సరం ఒకరోజు ఎక్కువగా దేవుడు యిచ్చియున్నాడు; ఇంతవరకు మనం ఏంసాధించాము అని ఆలోచించుకోవాలి.

మీరు పుట్టినప్పటినుండి ఇప్పటివరకు ఎన్నిరోజులు బ్రతికారోనన్నది ఎప్పుడైనా కూర్చొని లెక్కవేసుకొన్నారా? అసలు మీ వయసు ఎంత; అని మీరు ఎప్పుడైనా గుర్తుచేసుకొంటున్నారా? అసలు ఎలా మీ వయసు పెరిగిపోతుందోనన్నది గ్రహించుకొంటున్నారా? వయసు పెరిగే కొలది మీ బుద్ధిజ్ఞానాలు పెరగాలి కదా !అనుభవ జ్ఞానం పెరగాలి కదా! బాధ్యతలు కలగాలి కదా! ఒక పరిపక్వత రావాలి కదా! ఇంకా చిన్నపిల్లవాడి లాగా ,ఏ గురి లేని వారిగా బ్రతుకుతున్న యవనస్థులను ఈ రోజున చూస్తుంటే, వివాహమైన తర్వాత కూడా ఎటువంటి బాధ్యత లేని భర్తలుగా లేక భార్యలుగా తల్లిదండ్రులుగా ఉన్న వారిని చూస్తుంటే చాలా వేదన కలుగుతుందండి.

దేవుడు మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు. మనకు ఎన్నో తలాంతులు ఇచ్చాడు. మనకు ఎన్నో అవకాశాలు ఇస్తున్నాడు; వాటిని ఏం చేస్తున్నాము? వాటిని దేని కొరకు ఉపయోగిస్తున్నాము? దేవుని దగ్గర నుండి ఎన్నో దీవెనలు పొంది లోకం కొరకు వాటిని వాడే వారిగా ఈ రోజున ఎందరో ఉన్నారు.

అధికముగా దుర్మార్గపు పనులు చేయకుము, కాలమునకు ముందే నీవేల మరణము నొంద వలెను అని మహా జ్ఞాని అయిన సొలొమోను చెప్పినట్లుగా, ఎంతో మంది ఇవాళ దేవుడిచ్చు ఆయుష్షు దినములను దుర్వినియోగ పరచుకోవడమే కాకుండా; తప్పైన విధముగా వాడి చిన్న వయసులోనే అసంపూర్ణంగా, అర్ధాంతరంగా మరణించే వారిగా ఉంటున్నారు.

దేవా నా బ్రతుకు దినములు నిన్ను స్తుతించ గోరుతున్నాను, నీ ప్రణాళికలు ఎరిగి నీ కొరకు జీవించ గోరుతున్నాను అని మీరు ఎప్పుడైనా దేవుని సన్నిధిలో మోకరించి ప్రార్థించారా? ఈ రోజు ఏం చేయమంటావు ప్రభువా, నా సమయాన్ని ఎలా సద్వినియోగించుకోవాల ప్రభువా అని ప్రభువు సన్నిధిలో ప్రార్ధనతో దినచర్యను ప్రారంభిస్తే; సాయంత్రం అయ్యేటప్పటికీ తృప్తిగా పడకలోనికి చేరగలుగుతాము.

చాలాసార్లు మన ప్రాధాన్యతల లో ఏది ముందు ,ఏది ముఖ్యం, ఏది వెనక, ఏది అవసరం? ఏది లేనిది, అని మనం ఆలోచించుకోకుండా అనవసరమైన వాటి విషయంలో అనేక గంటలు ఖర్చు పెడుతున్నాం; అవసరమైన దాని కొరకు మన సమయాన్ని వెచ్చించ లేకపోతున్నాను. ఏంటి అవసరమైనది? లోక సంబంధమైన పనులా? మనుషులను సంతోష పెట్టడానికి చేసే ప్రయత్నాలా? అవసరమైనది ఒక్కటేనని ప్రభువు సెలవిచ్చియున్నాడు.



మరియ ఉత్తమమైన దానిని ఎన్నుకున్నది, ప్రభువు పాదములయొద్ద కూర్చుని ఆయన బోధ వింటుంది . ఎప్పుడు అయితే దినములో మొదటి సమయాన్ని దేవునికి ఇస్తామో, ప్రభువు దగ్గర కూర్చుని ఆయన మాటలు ఆలకిస్తామో, ఈ దినమంతటిలో ఏంచేయాలో? ఎలా చేయాలో? ఎప్పుడు చేయాలో? ఎక్కడ చేయాలో? ఏంటి అనే సంగతిని స్పష్టంగా పరిశుద్ధాత్ముడు మనకు బయలుపరుస్తూ ఉంటాడు. అంతేకాదు మనం దేవుని సన్నిధిలో ప్రార్థిస్తున్నప్పుడు ముఖ్యమైనవన్నీ ముందుకు వస్తాయి, అనవసరమైనవన్నీ వెనక్కి వెళ్లిపోతాయి. దేవుని సన్నిధికి మొదటి స్థానం ఇవ్వాలి. బ్రతుకుతెరువు కోసం ప్రయాస పడాలి గాని దాని కోసమే బ్రతుకుతుంటే మాత్రం అంతకంటే దౌర్భాగ్య పరిస్థితి మరొకటి లేదు.

ఎంత కష్టపడి ఉద్యోగం చేసినా మెరిట్ రాకపోవచ్చు, అధికారులు మెచ్చకపోవచ్చు, కష్టానికి తగిన ప్రతిఫలం రాకపోవచ్చు, అంతేకాదు ఈరోజులలో ఉద్యోగం ఉంటుందో, లేదోనన్నది ఎవరికీ తెలియదు. మనతో ఎప్పుడూ ఉండేది మన కుటుంబం. మన కుటుంబ సభ్యులతో సమయం గడపడం, కుటుంబ ప్రార్థన జరుపుకోవడం ఎంతో అవసరం. ఎన్ని పనులు ఉన్నా కుటుంబంగా దేవుని సన్నిధిలో కూడినప్పుడు దీవించబడతాము.

ఈ రోజున అనేకుల జీవితాల్లో సోమరితనానికి చోటిచ్చి ఎంతసేపు నిద్ర తిండి మీదనే ధ్యాస ఉంచుతున్నారు. వీటికే ప్రాముఖ్యత ఇస్తున్నారు. తిండి కోసం ఎన్ని తిప్పలైనా పడతారు, తిండి కోసం ఎంత దూరమైనా వెళ్తారు, తిండి కోసం ఎంత సమయమైనా కనిపెడతారు; కానీ దేవుని సన్నిధిలో కనిపెట్టమంటే, దేవుని సన్నిధిలో మొర పెట్టమంటే, దేవుని ప్రణాళికలు ఎరుగనట్లుగా సమయాన్ని ఆయన సన్నిధికి ఇమ్మంటే సమయం లేదంటారు.

ఈ డిసెంబర్ నెలలో ఒక తీర్మానం చేయవలసి ఉన్నది. ఈ పదకొండు నెలలు ఎలా బ్రతికామో అనే దాని గురించి చింతిస్తూ కూర్చోవడం వల్ల ప్రయోజనం లేదు గాని; ముందున్న కొద్ది రోజుల్లో ఆయన చిత్తమైతే గత దినములన్నిటిలో చేయలేని పనులను, బాకీ పడిపోయిన, వెనుకబడిపోయిన విషయాలను ప్రభువా ఈ సంవత్సరంలో చేసి ముగించినట్లుగా, మా బ్రతుకు దినములు నీవు మమ్ములను ఆశించిన స్థాయిలో మేము జీవించి, నీ నామానికి మహిమ తెచ్చునట్లుగా సహాయం దయచేయమని ప్రార్థన చేయవలసిన ఉన్నది.

## ప్రార్థన

పరిశుద్ధుడా! ప్రేమ గల తండ్రి ఇంత సులభముగా ఈ సంవత్సరంలో ఇన్ని రోజులు మేము పోగొట్టుకున్నామయ్యా, ఇప్పటివరకు ఏం చేసాము అని పరిశీలించుకోడానికి మా జీవితాలు సరిచేసుకోడానికి, వెనకబడిన ప్రతి విషయం లోను, ఆగిపోయిన ప్రతి విషయం లోనూ, నిర్వీర్యోగమైపోయినటువంటి, ప్రయోజనం లేని స్థితిలో ఉండిపోయినటువంటి ప్రతి సమయాన్ని నువ్వు తిరిగి నీ దీవెనతో పొందునట్లుగా ప్రతిరోజు నీ పాదాల సన్నిధిలో కనిపెట్టి నీ చిత్తములో బ్రతుకుటకు, క్షయమైన ఆహారం కొరకు కాక అక్షయమైన ఆహారం కొరకు కష్టపడుటకు, మనుషులను సంతోషపెట్టు వారిగా కాక, ప్రాణమిచ్చిన ప్రభువును సంతోష పెట్టుకుటకు, నీ చిత్తములో బ్రతికి, దీవించబడుటకు మా పిల్ల పిల్లలకు ఆశీర్వాదకరంగా ఉండుటకు, సహాయం చేయమని యేసు క్రీస్తు నామములో అడుగుచున్నాము తండ్రి

...ఆమెన్!

# క్రీస్తు శరీరధారి అగుటకు ..కారణములు

1. పాపులను రక్షించుటకు క్రీస్తు ఈ లోకమునకు వచ్చెను (1తిమోతి 1:15)
2. విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకు (మత్తయి 20:28)
3. ధర్మశాస్త్రమునకు లోబడినవారిని విమోచించుటకు (గలతీ 4:4-5)
4. అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు (హెబ్రీ 2:14-15)
5. ధర్మశాస్త్ర సంబంధమైన నీతి విధి నెరవేర్చుటకు (రోమా 8 :3-4)
6. గొఱ్ఱెలకు సమృద్ధిగా జీవము కలుగుటకు (యోహాను 10:10)
7. నశించిన దానిని వెదకి రక్షించుటకు (లూకా 19:10)
8. అపవాది క్రియలను లయపరచుటకు (I యోహాను 3:8)
9. లోకపాపమును మోసికొనిపోవుటకు (యోహాను 1:29)
10. సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు (యోహాను 18:37-38)
11. దైవరాజ్య సువార్తను ప్రకటించుటకు (లూకా 4:43)
12. మరల వచ్చి మనలను కొనిపోవుటకు (యోహాను 14:3)
13. మంచి కాపరిగా తన ప్రాణము పెట్టుటకు (యోహాను 10:11-18)
14. శిష్యులను సత్యమందు ప్రతిష్ఠ చేయుటకు ( యోహాను 17:18,19)
15. ధర్మశాస్త్ర శిక్ష నుండి తప్పించుటకు ( రోమా 8:1)
16. ఆదాము దోషమును తీసివేయుటకు (1 కొరింథీ 15:20,22,45,49)
17. సమస్తమును తెలియజేయుటకు ( యోహాను 4:25,26)
18. లోకమును రక్షించుటకు (యోహాను 3:17)
19. పరిచారము చేయుటకు (మార్కు 10:45)
20. మధ్యవర్తిత్వము జరుపుటకు (1 తిమోతి 2:5; హెబ్రీ 9:15)
21. తండ్రి చిత్తము నెరవేర్చుటకు ( యోహాను 6:38)
22. భూమి మీద అగ్ని వేయుటకు (లూకా 12:49-51)
23. ధర్మశాస్త్రము నెరవేర్చుటకు (మత్తయి 5:17)
24. లేఖనముల ప్రకారము లేఖనములు నెరవేర్చుటకు, ప్రవక్తల ప్రవచనములను నెరవేర్చుటకు ప్రభువు పరమును వీడి, ఈ లోకమునకు ఏతెంచెను. (1 కొరింథీ 15:3-4)



# క్రొత్త సంవత్సరం తీర్మానాలు


ఆర్.ఆర్.కె మూర్తి గారు



## బైబిలు కంఠతః చెయ్యాలి :

బైబిలు వచనాలను కంఠస్థం చెయ్యాలనే తీర్మానం చాలా గొప్పది! ఇది మంచి అభ్యాసం కూడా! ప్రార్థనా జీవితం బలపడాలంటే, నీ సాక్ష్యం నిగ్గుదేరాలంటే, ఇతరులకు నీ సలహా సంప్రదింపులు అర్థవంతం కావాలంటే వాక్యం కంఠతః చెయ్యాలి! తద్వారా నీ వైఖరి మారుతుంది, నీ దృక్పథం మెరుగవుతుంది, నీ మనస్సు పదును దేరుతుంది; విశ్వాసము, నిశ్చయత దృఢతరమౌతాయి!

విడివిడిగా అక్కడో వచనం, ఇక్కడో వచనం కంఠతః చేసే కంటె పెద్ద పెద్ద వాక్య భాగాలను నేర్చుకోవటం పెద్దవారికి మంచిదనిపిస్తున్నది. కంఠతః చేసిన వాక్య భాగం దైనందిన జీవితానికి అన్వయించుకోవాలి! క్రైస్తవుడనే సైనికుని చేతిలోని ఆయుధం 'బైబిలు'. దానిని సమయోచితంగా ప్రయోగించాలంటే, వాక్యం కంఠతః చేసి తీరాల్సిందే! ఊం! ఆలస్యమెందుకు? జనవరి ఒకటో తేదీనే ఆరంభించండి!



## బైబిలు మాటలు వినాలి :

"వినగల చెవి చూడగల కన్ను ఈ రెండును యెహోవా కలుగజేసినవే" (సామెతలు 20:12). రెండు చెవులు, రెండు కండ్లు, ఒకే నోరు! అందుకే ఎక్కువ వినాలి, ఎక్కువ చూడాలి! నీ చెవులు వింటే, నీ కండ్లు చూడగలుగుతాయి! వినే చెవులు గల విశ్వాసులు దేవునికి కావాలి! నీ తోటి పనివారు, నీ స్నేహితులు, నీ పిల్లలు, నీ యజమాని, నీ ఆఫీసరు, నీ ఉపాధ్యాయుడు, నీ విద్యార్థులు, పనిమీద నీ దగ్గరకు వచ్చేవారు, నీ తోటి క్రైస్తవులు వీరందరూ చెప్పేది వినాలి! హిజ్ మాస్టర్స్ వాయిస్ కంపెనీ వారి గ్రామ్ ఫోన్ గుర్తును చూచారా? కుక్క తన చెవులు నిక్కబొడుచుకొని వింటోంది! ప్రతి మనిషి వినటానికి వేగిరపడేవాడు, మాట్లాడటానికి నిదానించేవాడు, కోపించటంలో కూడా నిదానం గలవాడు అయి ఉండాలి (యాకోబు 1:19).



## దేవుని పని చేయాలి :

నెహెమ్యా తన పని ముగిసే వరకు ఆ స్థలం వదిలి పెట్టలేదు. యెరూషలేము పాడైపోయింది, గుమ్మములు కాలిపోయి యున్నాయి. ప్రాకారము కట్టడానికి పూనుకొన్నాడు. దేవుని కరుణా హస్తాన్ని నెహెమ్యా అభ్యర్థించాడు. మంచి కార్యం చేయడానికి బలము పుంజుకొన్నాడు. శత్రువులైన సన్బల్లటు, టోబియా, గెషెము వచ్చి వేళాకోళం చేసారు, తృణీకరించారు. అయితే పరలోక నివాసియైన దేవుడే నెహెమ్యా ఉద్యమాన్ని సఫలం చేసాడు.

52 రోజుల్లో కట్టడం పూర్తి అయినది. శత్రువులకు జారుగుండె పడినది. ఇది దేవుని పని అని వారికి బోధపడింది (నెహెమ్యా 6:15,16). పని మొదలుపెట్టి, దానిని ముగించలేకపోతే నగుబాట్లు! క్రొత్త సంవత్సరంలో నీవేది విత్తుతావో సంవత్సరాంతంలో అదే పంట నీకు లభిస్తుంది! ఈ నూతన సంవత్సరంలో పైన చెప్పిన హితవులు నీకు ఉపయోగకరమై, నిన్ను ధన్యతలోనికి నడిపించును గాక!




LIKE SHARE SUBSCRIBE

## Follow Our Social Media Pages

Scan Here

INSTAGRAM.COM @JAYAPAUL

FACEBOOK.COM @JAYAPAUL

YOUTUBE.COM @JAYAPAUL

TWITTER.COM @JAYAPAUL

**Join In Zoom KIDS Time**

Every Saturday @ 7:00 PM

YouTube @Dr Jayapaul

ఇప్పుడు అనుదిన ధ్యానం ప్రతి ఉదయం హిందీ, తమిళం, కన్నాడ, మలయాళం భాషలలో అందించడానికి ప్రభువు సహాయం చేస్తున్నాడు...

| | | | |
|---|---|---|---|
| అనుదిన ధ్యానం<br>ప్రతి రోజు ఉదయం 7:00 గం॥లకు<br>EP: 1621 | హెచ్చరిక..!<br>ప్రతి రోజు మధ్యాహ్నం 3:00 గం॥లకు<br>EP: 1588 | కల్వరి ప్రతిధ్వని<br>ప్రతి రోజు రాత్రి 9:00 గం॥లకు<br>EP: 1725 | మన్నా మనకు<br>ప్రతి రోజు మధ్య రాత్రి 12:00 గం॥లకు<br>EP: 2268 |
| अनुदिन ध्यान<br>ప్రతి రోజు ఉదయం 6:30 గం॥లకు<br>EP: 291 | அனுதின தியானம்<br>ప్రతి రోజు ఉదయం 7:00 గం॥లకు<br>EP: 533 | ಅನುದಿನದ ಧ್ಯಾನ<br>ప్రతి రోజు ఉదయం 7:00 గం॥లకు<br>EP: 441 | അനുദിന ധ്യാനം<br>పతి రోజు ఉదయం 6:00 గం॥లకు<br>EP: 160 |

Facebook @drjayapaul

| | | | |
|---|---|---|---|
| నేటి వాగ్దానం<br>ప్రతి రోజు ఉదయం 5:00 గం॥లకు | అనుదిన మన్నా<br>ప్రతి రోజు ఉదయం 6:00 గం॥లకు | మీకొరక మాట<br>ప్రతి రోజు మధ్యాహ్నం 12:00 గం॥లకు | దిద్దుబాటు<br>పతి రోజు సాయంత్రం 6:00 గం॥లకు |

For More Details 044-22434787 95 00 00 1111 www.jayapaul.org





# స్తుతించుడి

స్తుతి అనునది కృతజ్ఞత కలిగిన హృదయములో నుండి, సంతృప్తి కలిగిన జీవితములో నుండి వచ్చును. అంతేగాక, దేవుని ఔన్నత్యమును గుర్తించినవారు తమ హీనస్థితిని గ్రహించి, అయోగ్యులైన తమ పట్ల ఆయన చేసిన మేళ్ళన్నింటిని బట్టి ఆయనను స్తుతిస్తారు!

దేవుని ప్రేమించు వారికి ఆయన సమస్తమును సమకూర్చి జరిగిస్తాడు. గనుక యేసయ్యను ప్రేమించేవారు ఎల్లప్పుడు స్తుతి కలిగిన హృదయాన్ని కలిగి యుంటారు! మన ప్రభువు స్తుతుల మధ్య నివాసం చేస్తాడని గ్రహించినవారు ఎల్లప్పుడు ప్రభువును స్తుతిస్తూ ఉంటారు! ఎలాంటి స్థితిగతులు ఎదురైనా సణగరు, వెనక్కు తిరుగరు, యేసయ్యను దుఃఖపెట్టరు!

దానియేలుకు సింహాలబోను ఎదురైనప్పుడు; షద్రకు, మేషాకు, అబెద్నెగోలకు మండుచున్న అగ్నిగుండం ఎదురైనప్పుడు; దావీదుకు అనేక శ్రమలు, వేదనలు, భయంకరమైన సమస్యలు ఎదురైనప్పుడు; యోబు తనకున్న సమస్తమును పోగొట్టుకొన్నప్పుడు కూడా ప్రభువుకు స్తోత్రములు, స్తుతులు చెల్లించారు. ప్రభువు బిడ్డలుగా జీవిస్తున్న విశ్వాసులు ఏమి ఎదురైనప్పటికి స్తుతి కలిగిన హృదయం గలవారుగా ఉంటారు. ఎందుకంటే బైబిలు 'స్తుతించు... స్తుతించు... స్తుతించండి...' అని ప్రబోధిస్తూనే ఉంది! యేసయ్యను స్తుతిస్తూ ఉండటం ఎంతో మంచిది, మధురమైనది!

"స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కనుపరచునట్లు వాడు మార్గము సిద్ధపరచుకొనెను" (కీర్తన 50:23) అని గ్రహించినవాడు-నా రక్షణ కర్తయైన దేవుడు బహుగా స్తుతినొందును గాక (కీర్తన 18:6); నేను పాడెదను, యెహోవాను గూర్చి స్తుతిగానము చేసెదను (కీర్తన 57:7); వారి పండ్లకు మనలను వేటగా అప్పగింపని యెహోవా స్తుతినొందును గాక (కీర్తన 124:6) అని పూర్ణహృదయంతో దేవుని స్తుతిస్తారు.

అయితే మృతులును, మౌనస్థితిలోనికి దిగిపోవువారును యెహోవాను స్తుతించరు. ప్రేతలు లేచి నిన్ను స్తుతించునా? సజీవులు సజీవులే గదా నిన్ను స్తుతించెదరు. యేసు రక్తముతో కొనబడిన ప్రతివారు తమ హృదయాలను స్తుతులతో నింపుకొని, నిండా దేవునికి స్తుతులు చెల్లిస్తారు. ఈ మట్టి దేహములో ప్రాణమున్నంత వరకు నా ఎత్తైన ఆశ్రయ దుర్గమా, బలమైన ఆశ్రయమా, నీ యందు నేను ఉన్నందుకు నిన్ను స్తుతిస్తున్నాను; నన్ను రక్షించు అని యేసు ప్రభువును మనసారా స్తుతిస్తారు.

-శ్రీమతి సులోచన పాల్

దేవుడు మిమ్ము ను ప్రేరేపిస్తే మీ కానుకలను ,విరాళములను పంపుటకు ఈ QR CODE ను ఉపయోగించండి

95 0000 1111 9100 100 888

# 2024 లో జరిగిన సేవా సమాచారం

| నెల | కార్యక్రమం | వివరం |
|---|---|---|
| జనవరి | 15th-ఉపవాస ప్రార్థన | (విజయవాడ) |
| | 26th-పాండిచ్చేరి | (గెట్ టు గెదర్) |
| | 28th-వీధి పరిచర్య | (చెన్నై) |
| | 30th-అనాధాశ్రయం | (లిటిల్ డ్రాప్స్) |
| ఫిబ్రవరి | 8th-ధర్మాజీగూడెం | (ఉజ్జీవ సభ) |
| | 15th-బెంగళూరు | (గెట్ టు గెదర్) |
| | 28th-విజయవాడ | (పుట్టినరోజు) |
| | 29th-హైదరాబాద్ | (పుట్టినరోజు) |
| మార్చి | 19th-న్యూఢిల్లీ | (ఆధ్యాత్మిక సమావేశం) |
| | 20th-న్యూఢిల్లీ | (గెట్ టు గెదర్) |
| | 28th-గుడ్ ఫ్రైడే | (చెన్నై) |
| | 30th-ఈస్టర్ | (చెన్నై) |
| ఏప్రిల్ | 10th, 11th-ముంబై | (గెట్ టు గెదర్) |
| | 17th, 18th-కోల్కతా | (గెట్ టు గెదర్) |
| | 27th-యూత్ మీటింగ్ | (కల్వరి చర్చ్ చెన్నై) |
| మే | 8th-ఉదంపూర్ | (గెట్ టు గెదర్) |
| | 18th-వీధి పరిచర్య | (చెన్నై) |
| | 27th, 28th, 29th-VBS | (కల్వరి చర్చ్ చెన్నై) |
| జూన్ | 17th-బెంగళూరు | (గెట్ టు గెదర్) |
| | 18th-విజయవాడ | (గెట్ టు గెదర్) |
| | 19th-తణుకు | (గెట్ టు గెదర్) |
| | 20th-పెరవలి | (మందిర ప్రతిష్ఠ) |
| | 27th-వీధి పరిచర్య | (వైకుంఠపురం ,చెన్నై) |
| జూలై | 10th-భీమవరం | (గెట్ టు గెదర్) |
| | 15th-సేవ సమర్పణ | (చెన్నై) |
| | 17th-ముంబై | (గెట్ టు గెదర్) |
| ఆగష్టు | 13th-బెంగళూరు | (గెట్ టు గెదర్) |
| | 15th-గృహ కూడిక | (Prof.Samuel) |
| | 20th-టీమ్ మీటింగ్ | (కల్వరి చర్చ్ చెన్నై) |
| సెప్టెంబర్ | 7th-యూత్ మీటింగ్ | (కల్వరి చర్చ్ చెన్నై) |
| | 8th-వీధి పరిచర్య | (పళ్లికర్నై చెన్నై) |
| | 16th-రాజమండ్రి | (గెట్ టు గెదర్) |
| | 17th-హైదరాబాద్ | (Ps.Joseph Prakash Birthday ) |
| అక్టోబర్ | 2nd-6th-హైదరాబాద్ | (వర్షిప్ కాన్ఫరెన్స్) |
| | 18th-దుబాయ్ | (గెట్ టు గెదర్) |
| | 26th-గృహ కూడిక | (Bro.Ravindra) |
| | 27th-Anniversary | (కల్వరి చర్చ్ చెన్నై) |
| | 30th, 31ST-ముంబై | (గెట్ టు గెదర్) |
| నవంబర్ | 4th-బొమ్మూరు | ( మీటింగ్) |
| | 5th-వివాహ కార్యక్రమం | ( రాజమండ్రి) |
| | 22nd-సెమి క్రిస్మస్ | (IIT MADRAS) |
| | 25th-హైదరాబాద్ | (Anniversary) |
| | 26,27th-దోహా ,ఖతార్ | (గెట్ టు గెదర్) |
| | 29th-సెమి క్రిస్మస్ | (CANCER INSTITUTE) |
| డిసెంబర్ | 1st-ఐశ్వర్య మహల్ | (చెన్నై) |
| | 3rd-సెమి క్రిస్మస్ | (ఏలూరు) |
| | 13th-నాదెండ్ల | (మందిర ప్రతిష్ఠ) |
| | 25th-క్రిస్మస్ | (చెన్నై) |
| | 31st-కనిపెట్టు ఆరాధన | (చెన్నై) |





# క్రీస్తు నందున్నవాడు నూతన సృష్టి

"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను". ( II కొరింథీ 5:17 )

యేసుక్రీస్తును నమ్మినవారిని ఆయన క్రొత్తవారినిగా చేయును. నేను పాపిని, నేను పాడైపోవుచున్నానని యేసునొద్దకు వచ్చు ప్రతివారిని ఆయన తన చేతులలోనికి తీసుకొని నూతన సృష్టిగా చేయును. క్రీస్తు యిచ్చు భక్తి అతుకుల భక్తి కాదు! 'ఎవడును పాత బట్టకు క్రొత్త బట్ట మాసిక వేయడు; వేసిన యెడల... చినుగు మరి ఎక్కువగును. అదియును గాక క్రొత్తదానిలో నుండి తీసిన ముక్క పాతదానితో కలియదు' (మత్తయి 9:16; లూకా 5:36).

మన పాత పాప స్వభావానికి ఎన్ని మంచి కార్యాలు, ధర్మ కార్యాలు అను మాసిక వేసినను అది నిలువదు సరికదా, మరింత మోసకరమగును. యేసుక్రీస్తు యిచ్చు జీవితము పాత, క్రొత్తల మిళితము కాదు గాని, పూర్తిగా క్రొత్తదే! అనేకులు వారి పాత స్వభావమును విడిచిపెట్టకుండా, భక్తి వేషాన్ని ధరిస్తున్నారు. వీరినే వేషధారులని ప్రభువు చెప్పెను.

యేసుప్రభువు కాలములో నున్న శాస్త్రులు, పరిసయ్యులు బహిరంగ విషయాలలో భక్తిగా కనబడినను, హృదయములలో అక్రమముతో నిండియుండిరి. అంతరంగములో పాపాలపై జయము లేకపోయినప్పటికి, బహిరంగముగా భక్తి వేషాలతో జీవించిరి. ఇటువంటి వారినే 'సున్నము కొట్టిన సమాధులారా' అని ప్రభువు చెప్పెను (మత్తయి 23:27).

ఈ వర్తమానమును చదువుచున్న ప్రియ సహోదరా! సహోదరీ! నీ అంతరంగ జీవితములో పాపపు ఆలోచనలపై, తలంపులపై జయమున్నదా? క్రీస్తు యిచ్చు నూతన స్వభావాన్ని సంపాదించుకొన్నావా?

ఇదిగో, ఇప్పుడే నీ పాత రోత జీవితమునంతయు యేసుప్రభువు నొద్ద ఒప్పుకొంటే ఆయన నీ ప్రతి పాపమును తన రక్తములో కడిగివేసి, నీకు నూతన జన్మమిచ్చును. ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని దేవుని రాజ్యమును చూడలేడని; ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించవలెనని ప్రభువు చెప్పెను (యోహాను 3:3-5). మన పాపముల కొరకు మనము పశ్చాత్తాపపడి, ఏకాంతముగా వెళ్ళి ప్రార్థించుచు, వాక్యము పఠించుచు ప్రభువు సన్నిధిలో గడిపితే మనమును నూతన హృదయమును పొందగలము!

SPECIAL OFFER
కల్వరి ప్రేమధార
ONE YEAR BOOKS
కల్వరి ప్రేమధార పత్రికను మీరు పొందగోరినట్లైతే
కనీస వార్షిక విరాళము రూ :250/- పంపి పొందగలరు !
(2013,2017, 2018, 2019) కల్వరి ప్రేమధార పత్రికలు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం స్పైరల్ బౌండ్ బుక్స్ గా సిద్ధముగా ఉన్నవి !
ఈ బౌండ్ బుక్స్ ను రూ :670/- లకే అందిస్తున్నాము
Google Pay PhonePe 95 0000 1111

Pray November-December Ministry Praise






# దయచేసి గమనించండి..!
# సహకరించండి..!

- మీ అడ్రస్ లు అన్నింటిని కంప్యూటర్ లో సరిచేయుచున్నాము . గనుక మీ అడ్రస్ లో లోపాలు ఉంటే దయచేసి మీ చిరునామాను వివరముగా అనగా మీ పేరు , ఇంటి నెంబర్ ,వీధి పేరు , ఊరు ,పోస్టు ,మండలం ,జిల్లా, పిన్ కోడ్ మరియు మీ ఫోన్ నెంబర్ ను కూడా తెలియజేయండి !
- మీ అడ్రెస్స్ లో మార్పు ఉన్నా , ఒకటి కంటే ఎక్కువ పత్రికలు వస్తున్నా ఏ పేర్లతో వస్తున్నాయో దయచేసి వివరముగా ఒక ఉత్తరం పై వ్రాసి మాకు పంపండి !
- మీరు పత్రికను కొనసాగించాలి అని కోరినట్లైతే ,క్రమముగా పత్రికకు కొంత రుసుము పంపి సహకరించగలరు ! లేనియెడల అదియు మాకు తెలియజేయండి
- పత్రిక విషయము ,రుసుము పంపిన విషయము ఇంకా ఇతర వివరములు కొరకు దయచేసి మీరు ఆఫీస్ నెంబర్ **(8939393939)** కు ఉదయం 10 గం|| నుండి రాత్రి 10 గంటల మధ్యలోనే చేయగలరు
- మీ విరాళములను M.O లేక Cheque ద్వారా కూడా పంపించవచ్చు.వాటిని **Jayapaul Foundations** పేరున మాత్రమే పంపండి!
- మీరు మీ కానుకలను ఆన్లైన్ ద్వారా పంపిస్తే ఏ బ్యాంకు ద్వారా, ఎంత పంపారోఅన్నది Whatsapp ద్వారానో లేక ఉత్తరం ద్వారానో తెలియజేయండి! అప్పుడు మీకు రసీదులు పంపుటకు సహకరించిన వారౌతారు!
- మీ విరాళములను ఇవ్వబడిన ఈ QR Codeను Scan చేసుకొని పంపించవచ్చును

**GPAY/PHONE PAY : 9500001111**

**ICICI Bank**

A/C NO : **021205006901**
IFSC CODE: **ICIC0000212**
BRANCH : **Santhome**

ADDRESS

**JAYAPAUL FOUNDATIONS**
**29,NEW COLONY ROAD**
**VELACHERY,CHENNAI-42**

● ఈ పత్రిక ఉచితం కాదు, వార్షిక విరాళము రూ : 250/- ●



# ఆయన భూమి మీద విశ్వాసము కనుగొనునా

(లూకా 18:8)

"విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునై యున్నది" (హెబ్రీ 11:1). అనగా మనము విశ్వసించినది మనము చూడగలగాలి! క్రియలు లేని విశ్వాసము మృతమని మనమెరుగవలెను (యాకోబు 2:26). అయితే ప్రతీది ఋజువులతో నెరవేరినప్పుడు నమ్మటం విశ్వాసము కాదు గాని, విశ్వసించిన దానిని ఋజువుపరచటమే విశ్వాసము!

ప్రపంచంలో విజ్ఞానం పెరిగేకొద్దీ, విశ్వాసం తరిగిపోవటం చూస్తున్నాము! అయితే నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును (హెబ్రీ 10:38); వెలి చూపును బట్టి కాక, విశ్వాసము వలన నడుచుకొనుచు ( II కొరింథీ 5:6). అయితే ప్రస్తుత దినాల్లో 'విశ్వాసులు' అను మాట వాడుకలో ఉన్నప్పటికిని; విశ్వాసము లేనివారిగానే దేవుని బిడ్డలు, సేవకులు జీవించుచున్నారు. ప్రతీది లెక్కలు వేసుకొనుచు, లాభనష్టాలు చూసుకొంటూ, అనుకూల, ప్రతికూల పరిస్థితులను బట్టి ప్రవర్తించటం: లోకానుసారులుగా జీవించటం: లోకమిచ్చు భద్రతను, అధికారమును, మెప్పులను, గొప్పలను కోరుకొనటం చూస్తున్నాము!

అయితే మనం మరొక్కసారి హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11వ అధ్యాయాన్ని జాగ్రత్తగా చదివితే, అలనాటి భక్తులు విశ్వాసమును బట్టి ఎట్టి కార్యములు సాధించారో, ఎలా జీవించారో చూస్తున్నాము! ఈ విశ్వాస వీరుల జాబితాలో మనమేమైనా ఇమడగలమా? అని పరీక్షించుకోవాలి! అవును! వారు అనేక అద్భుత, ఆశ్చర్య కార్యాలను; గొప్ప జయాలను విశ్వాసము ద్వారా సాధించిరి (హెబ్రీ 11:33-35).

"మరికొందరు తిరస్కారములను కొరడా దెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి. రాళ్లతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింప బడిరి, ఖడ్గముతో చంపబడిరి, గొఱ్ఱెచర్మములను మేకచర్మములను వేసికొని, దరిద్రులై యుండి శ్రమపడి హింసపొందుచు, అడవులలోను కొండల మీదను గుహలలోను సొరంగములలోను తిరుగులాడుచు సంచరించిరి" (హెబ్రీ 11:36-38).

ఈనాడు విశ్వాసుల ద్వారా ఆశ్చర్యకార్యాలు చూడాలని ఆశిస్తున్నామే గాని; విశ్వాసముతో అవమానాన్ని, నిందను భరించడానికి: హింసను, బాధను అనుభవించ డానికి; హతసాక్షులుగా ప్రాణము సమర్పించుటకు ఎంతమందిమి సిద్ధంగా ఉన్నాము? "నేను నమ్మినవాని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొని యున్నాను" (II తిమోతి 1:12) అన్న పౌలు కలిగియున్న విశ్వాసాన్ని కలిగి; దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో పునాదులు గల ఆ పట్టణము కొరకు ఎదురుచూచువారిగా ఉందాం! మన విశ్వాసాన్ని కాపాడుకొందాం! - యస్ . జయపాల్



# కల్వరి దర్శనం

## టీవి పరిచర్యలలో పాలిభాగస్థులవ్వండి

ప్రతి రోజూ ఉదయం 6.30 నిమిషములకు మా మూవీస్ లోను, రాత్రి 7:00 గంటలకు శుభవార్త లోను , 8:00 గంటలకు ఆరాధన లోను తెలుగు లో ప్రసారమగుచున్న కార్యక్రమాలు కొనసాగునట్లు ఈ పరిచర్యలు ద్వారా మేలు పొందుచున్న మీరు ప్రార్థించండి.

మీ విరాళములు పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్తులవ్వండి. వీటితో పాటుగా ప్రతి రోజు హిందీలోను , తమిళంలోనూ , మళయాలం లోనూ, మరియు బెంగాళీ, ఒరియా భాషల్లో కూడా కార్యక్రమాలు ప్రసారమగుచున్నవి.

ఇంకా ఇతర భాషలలో కూడా ప్రారంభించాలని ప్రార్థిస్తున్నాము. మీరు కూడా ప్రార్థించండి.ఇట్టి భారభరితమైన పరిచర్యలలో మీరు కూడా పాలిభాగస్థులగునట్లు

₹1000 మరియు ₹10,000 ప్రభువు మిమ్మును ప్రేరేపించిన కొలది మీ విరాళములను కానుకలను పంపి దైవాశీషులు పొందండి.

కల్వరి దర్శనం టీ.వి పరిచర్యకు మీరు ఆన్లైన్ లో రుసుము పంపినప్పుడు మీ వివరములను తప్పక ఎంటర్ చెయ్యమని బ్యాంక్ వారిని కోరండి,అలాగే మాకును తెలియచేయండి.

మీరు ఎప్పుడు పంపారో ,ఎంత పంపారోఅన్నది ఫోన్ ద్వారా లేక వాట్సాప్ ద్వారా మాకు తెలియచేయండి. అప్పుడు మీకు జవాబు ఇవ్వడానికి సహకరించిన వారు అవుతారు .

వివరములు కొరకు

8939393939 (10 AM -10 PM)

044-22434787 95 0000 1111

## BANK DETAILS

**ICICI Bank**

JAYAPAUL FOUNDATIONS

| | |
|---|---|
| A/C NO | 021205006901 |
| IFSC CODE | ICIC0000212 |
| BRANCH | Santhome |

**Union Bank**

JAYAPAUL FOUNDATIONS

| | |
|---|---|
| A/C NO | 207211100000229 |
| IFSC CODE | UBIN0820725 |
| BRANCH | KODAMBAKKAM |

**Canara Bank**

JAYAPAUL FOUNDATIONS

| | |
|---|---|
| A/C NO | 0926101018098 |
| IFSC CODE | CNRB0000926 |
| BRANCH | PADMANABHA NAGAR |

మీ విరాళములను కానుకలను పంపుటకు ఈ QR CODE ను స్కాన్ చెయ్యండి

Google Pay PhonePe 95 0000 1111

Address:
JAYAPAUL FOUNDATIONS
29,NEW COLONY ROAD
VELACHERY,CHENNAI-42

Visit Our Website : www.Jayapaul.org

# కల్వరి చర్చ్ చెన్నై - క్రిస్మస్ ఆరాధన

## 25-12-2024 ( బుధవారం )

సమయం : ఉదయం 10:00 గం||ల నుండి మధ్యాహ్నం 1.00 గం||ల వరకు

స్థలం : **ఐశ్వర్య మహల్**, నెం. 151, జవహర్ లాల్ నెహ్రూ రోడ్,
M.M.D.A Bus Stop స్టాప్ దగ్గర, అరుంబాక్కం, చెన్నై - 106.

## కనిపెట్టు ఆరాధన

**31-12-2024 ( మంగళవారం)**

సమయం: రాత్రి 9:00 గం|| - 2:00 గం|| ల వరకు

## నూతన సంవత్సర ఆరాధన

**01-01-2025 ( బుధవారం )**

సమయం: ఉదయం 10:00 గం|| లకు

స్థలం : **ఐశ్వర్య మహల్**, నెం. 151, జవహర్ లాల్ నెహ్రూ రోడ్,
M.M.D.A Bus Stop స్టాప్ దగ్గర, అరుంబాక్కం, చెన్నై - 106.

SCAN FOR LOCATION
అడ్రస్ కొరకు ఈ QR కోడ్ ను స్కాన్ చెయ్యండి

వివరములకు
8939393939
95 0000 1111

# కల్వరి చర్చ్ - చెన్నై

## ఆదివారపు ఆరాధనలకు ఆహ్వానము

* డిసెంబర్ 8,15,22 కల్వరి చర్చి చెన్నై లో జరిగే ఆరాధనలలో పాల్గొని దైవాశీర్వాదములు పొందండి.
* ప్రతి ఆదివారం మొదటి ఆరాధన: 9 AM -12 PM,రెండొవ ఆరాధన:1PM -3 PM
* దైవజనుని వ్యక్తిగతముగా కలుసుకొని ప్రార్థించుకోవాలనుకొనేవారు రెండొవ ఆరాధనకు రాగలరు
* ముందుగానే ఫోన్ చేసి, అడ్రస్ వివరములు తెలుసుకుని రండి!

SCAN QR CODE FOR LOCATION

పూర్తి చిరునామా కొరకు స్కాన్ చేయగలరు.

For More Details: 044-22434787 | 950000 1111 Visit Our Website : www.jayapaul.org

CMBT
BUS NO'S : M70, 570,570S
BABY NAGAR ( VELACHERY )

**CALVARY CHURCH CHENNAI**
29, New Colony Road,Velachery, Chennai-600042



# కల్వరి దర్శనం

టీవీ కార్యక్రమాలు

**వీక్షించండి..! ప్రార్థించండి..!**



| | |
|---|---|
| మా మూవీస్ — Everyday @ 6:30 AM | శుభవార్త — Everyday @ 7:00 PM |
| ఆరాధన — Everyday @ 08:00PM | शुभ सन्देश — Mon - Sat @ 07:30PM |
| ഹാർവെസ്റ്റ് — Mon @ 03:00PM | நம்பிக்கை — Mon - Fri @ 07:00PM |
| தமிழன் — Sat @7:30 pm - Sun @6pm | ஜாய் — Thu - Sun @ 09:00PM |
| জি বাংলা — Friday @ 6:30 AM | ଆଲୋକର — Sat - Sun @ 06:30AM |

ఇతర భాషల వారికి సువార్త అందించుటకు మీ సహాయ సహకారములు అందించుటకు
QR కోడ్ స్కాన్ చేయుట ద్వారా మీ కానుకలు పంపవచ్చును

Google Pay PhonePe

**95 0000 1111**

Watch - Share - Support & Pray

For More Info : www.jayapaul.org 89 39 39 39 39